విశాలాంధ్ర కృష్ణా జిల్లా

తాగునీరు ఏది... శుద్ధ కృష్ణాజలాలు ఎక్కడ?

-గుక్కెడు తాగునీరు కోసం విలవిలలాడుతున్న గిరిజన తండాలు
-పట్టించుకోని పాలకులు, అధికారులు
-ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు

విశాలాంధ్ర-ఎ కొండూరు : మండలంలోని గిరిజన తండాలు గుక్కెడు శుద్ధకృష్ణా జలాల కోసం ఎదురు చూస్తున్నాయి. మధ్య అసలే ఈ ప్రాంతంలో ఉన్న నీటిలో సిలికా ఉన్నదని ప్రభుత్వ అధ్యయనాల ద్వారా తెలిసిన విషయం అందిరికీ తెలిసిందే... ఐతే ఈ ప్రాంతంలో 15 సంవత్సరాలుగా కిడ్నీ వ్యాధులతో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. కొంత మంది వ్యాధి భారినపడి మంచన మూలుగుతున్నారు. ఈ ప్రాంతంలో ఈ తరహా క్రానిక్ కిడ్నీ డిసీజ్‌కి కారణం మాత్రం తాగునీటిలో అధిక శాతం సిలికా ఉండటమే ప్రధాన కారణం అని ప్రభుత్వా అధికారులు తేల్చారు. ప్రాంతంలో ఉన్న కిడ్నీ సమస్యను పరిష్కరించే దిశగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ఆర్‌డబ్ల్యూఎస్‌ఎస్సి వెంకటరమణలు ఒక ప్రణాళిక ప్రకారం ప్రతి ఒక్క గిరిజన తండాలో సింటెక్స్ ట్యాంకులను నిర్మించి వాటిలో రెడ్డిగూడెం మండలం కుదప కృష్ణా జలాల సంపు నుండి నీటిని ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా తరలించి గిరిజన తండాల్లో ఉన్న ట్యాంకర్లలో నింపుతున్నారు. అయితే ఈ ప్రక్రియ మొత్తం గత కొంతకాలం సజావుగా జరిగిన ఈ మధ్యకాలంలో ట్యాంకుల్లో పోసే శుద్ధమైన కృష్ణ జలాలు మురికిగా ఉంటున్నాయని వాటిలో చిన్నచిన్న తోక పురుగు వంటివి కూడా ఉంటున్నాయని గిరిజన తండాలలో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుద్ధమైన కృష్ణా జలాల సమస్యను ఇప్పటికి కొన్ని వందలసార్లు మండల జిల్లా అధికారులతో పాటు స్థానిక అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకు తెలియజేశామని కానీ ఏ ఒక్కరూ కూడా సమస్యను పరిష్కరించే దిశగా ఆలోచించడం లేదని గిరిజనులు అంటున్నారు. ఎన్నో వేల కోట్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఖర్చు పెట్టే ప్రభుత్వం గుక్కెడు శుద్ధమైన కృష్ణా జలాలను అందించలేకపోవడం సిగ్గుచేటని పలువురు గిరిజన నేతలు ఆరోపిస్తున్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు నెలకు పదివేల రూపాయలు పింఛన్ ఇస్తేనో ప్రభుత్వం మందులు ఉచితంగా ఇస్తేనో సమస్య పరిష్కారం కాదని, ఈ కిడ్నీ మహమ్మారి శాశ్వత పరిష్కారం శుద్ధమైన కృష్ణ జలాలేనని పలువురు అంటున్నారు. ఈ కిడ్నీ సమస్య ఈ ప్రాంతంలో ఇంతలా పెరిగిపోవడానికి ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యమేనని, ఇంత నిర్లక్ష్యం కారణంగానే ఈ కిడ్నీ మహమ్మారి మా తండాలపై పడి వందలాదిమందిని బలి తీసుకుందని పలువురు గిరిజనులు తమ బాధను వెళ్ళగక్కుతున్నారు. గతంలో మా ఆహారపు అలవాట్లపై మాట్లాడిన రాజకీయ నాయకులు ఇప్పుడు తాగునీరులో సిలికా ఉందని తెలిసిన తర్వాత ఏం సమాధానం చెబుతారని గిరిజనులు నాయకులను సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఈ మండలంలో ఇంతలా కిడ్నీ వ్యాధులు ప్రబలి ఉన్న స్థానిక అధికారులు కానీ, జిల్లా అధికారులు గానీ ఏమి పట్టనట్టు వ్యవహరించడం సరికాదని సమస్యను శాశ్వత పరిష్కారం దిశగా పనిచేయాలని కోరుతున్నారు. అలానే రెండు రోజులుగా మండలంలోని మత్రియ తండా చైతన్యనగర్ తండాలలో కృష్ణా జలాలు చాలా మురికిగా వస్తున్నాయని ఆ విషయాన్ని అధికారులు దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడంలేదని ఉమ్మడి జిల్లాల ఎస్ఎఫ్ఐ నాయకుడు కుమార్‌నాయక్ ఆరోపించారు. ఇదే విధంగా కృష్ణాజిల్లాలు సరఫరా విషయంలో ప్రభుత్వం అధికారులు మొండివైఖరి ప్రదర్శిస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన అన్నారు.

కిడ్నీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

సీపీఐ మండల కార్యదర్శి మేకల డేవిడ్

గిరిజన కిడ్నీ ప్రభావితి ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారం దిశగా శుద్ధమైన కృష్ణా జలాలను తాగునీరుగా అందించాలని తాగునీరుగా వస్తున్న కృష్ణా జలాలు పూర్తిగా మురికిగా ఉండటంతో ఆ నీటిని తాగలేకపోతున్నారని ప్రభుత్వానికి అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా వారి పందానీ మాత్రం మార్చుకోవడం లేదని ఆయన అన్నారు. తాగునీటి విషయంలో ఇదే అలసత్వం అధికారులు ప్రదర్శిస్తే మండల కార్యాలయాలు ముందు ధర్నా కార్యక్రమం చేపడతామని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు.

జగనన్న హౌసింగ్ లే-అవుట్ పనులు పరిశీలించిన హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యనారాయణ

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ పట్టణం పరిధిలోని మల్లయ్యపాలెం లోని జగనన్న హౌసింగ్ లే-అవుట్‌ను కృష్ణా జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ గోర్జి సూర్యనారాయణ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా గృహ నిర్మాణ పురోగతి పెంచేందుకై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్న గృహాలకు ప్రభుత్వ నమూనా ప్రకారం వేస్తున పెయింటింగ్, తదితర పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ హౌసింగ్ డిఇ రామోజీ నాయక్, పామర్రు డిఇ నిరీక్షణరావు, గుడివాడ అర్బన్ ఎఇ సుబ్బారావు గారు, బిక్షం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కుట్టు మిషన్ల పంపిణీ

విశాలాంధ్ర-పెడన : పట్టణ పరిధిలో ప్రేమాంజలి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో 15 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిస్టర్ హెలెన్ మాట్లాడుతూ మా సంస్థ తరఫున ఎన్నో సేవా కార్యక్రమాలు క్రమం తప్పకుండా చేస్తున్నామనిఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రేమాంజలి సోషల్ సర్వీస్ సిస్టర్స్ మరియు సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ధాన్యం చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని పాములపాడు పిఏసిఎస్ (సొసైటీ)లో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రం నుండి ఆఫ్లైన్ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్యనారాయణ ట్రేడర్స్ రైస్ మిల్లు దోసపాడు, వెంకట కనకదుర్గ రైస్ మిల్లు, పెదపారుపూడి యాజమాన్యం ద్వారా పిఏసి పాములపాడు ఇన్చార్జి కే. కుమారి రైతులకు శనివారం చెక్కులను పంపిణీ చేశారు.

రవి ప్రకాష్ సిలికానాంధ్రలో సంజీవిని'విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం కూచిపూడి లోనిరవి ప్రకాష్ సిలికానాంధ్ర సంజీవిని వైద్యాలయంలో శనివారం శ్రీసంజీవిని ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. ఒకవైపు వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ఇంకొక వైపు మంగళ వాయిద్యాలహోరులో ఉదయం 9 గంటల 28 నిమిషాలకు విగ్రహ ప్రతిష్ట నుఆ వైద్యాలయం వ్యవస్థాపకులు కూచిభొట్ల ఆనంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్. నాటక రంగ సంస్థ మాజీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ,సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి, అమరబాలేశ్వర రావు దంపతులు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు నిమ్మగడ్డ సత్య ప్రకాష్, సిలికాన్ ఆంధ్ర వైద్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జొన్నలగడ్డ హనుమకుమార్, అరుణకుమారి దంపతులు, ఆ వైద్యాలయం సలహా మండలి కమిటీ సభ్యులు సోమయాజుల మురళీకృష్ణ, సుభాష్ చంద్రబోస్, కోనేరు రాజేంద్రప్రసాద్, పినమనేని గోపాలకృష్ణ, గోపిశెట్టి రంగారావు, పామర్తిశివ కుమార్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కె రామాంజనేయులు, మద్దాల కామేశ్వరరావు, దోనేపూడి శివరామయ్య, వైద్యాలయం పిఆర్‌ఓ కనపర్తి పవన్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు

ఉచిత గుండె పరీక్షల శిబిరం

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడిలోని రవి ప్రకాష్ సిలికాన్ ఆంధ్ర సంజీవిని వైద్యాలయంలో శనివారం ఫిదా గుండె వైద్య పరీక్షలు శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో25 మంది రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఈసీజీ టెస్ట్ కూడా నిర్వహించి మందులు పంపిణీ చేశామని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జొన్నలగడ్డ హనుమ కుమార్ తెలిపారు. విజయవాడలోని రమేష్ హాస్పటల్. వైద్య నిపుణులు డాక్టర్ బండారుఅనూష (క్లినికల్ కార్డియాలజిస్ట్) ఈ శిబిరంలో పాల్గొని పరీక్షలు నిర్వహించారు. రమేష్ హాస్పటల్ మార్కెటింగ్ హెడ్ రాజశేఖర్, డైరెక్టర్ పి. శ్రీనివాసరావు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్లే కార్డతో 104 సిబ్బంది నిరసన

విశాలాంధ్ర-కూచిపూడి : తమ కోర్కెల సాధన కోసం శనివారం 104 సంచార వైద్యశాలసిబ్బంది నూతనంగా తమ నిరసన తెలిపారు. 104 ఎం ఎం యుఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లే కార్డులతో మొవ్వ 104 సంచార వైద్యశాల డిఈఓ కైలా కోమలి, డ్రైవర్ ఎం. రవీంద్ర విధులో పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర-ఘంటసాల : ఘంటసాల శాఖా గ్రంథాలయం నందు సమ్మర్ క్యాంపు గ్రంథాల అధికారి ఎం శరత్ కుమార్ ఆధ్వర్యంలో 6వ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డి నాగరాజు పోలీస్ డిపార్ట్‌మెంట్ ఘంటసాల పాల్గొని విద్యార్థులచే కథలు చదివించడం చెప్పించడం జరిగింది.

తనిఖీల పేరుతో వేధింపులు మానుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : తనిఖీల పేరుతో రాష్ట్రంలో ఉన్న ఓకేషనల్ కళాశాలల యాజమాన్యాలను ప్రభుత్వం వేధింపులకు గురిచేస్తోందని రాష్ట్ర ఓకేషనల్ జూనియర్ కళాశాలల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి శాంతికుమార్ ఆవేదన వ్యక్తంచేశారు. శనివారం నగరంలోని ఒక హోటల్‌లో అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ కనీస సౌకర్యాలు కల్పించని కార్పొరేట్ కళాశాలలకు ఇంటర్ బోర్డు కొమ్ముకాస్తుందని ఆరోపించారు. ఎక్కువ మొత్తల్లో ఫీజులు చెల్లించలేని గ్రామీణ ప్రాంతాల్లోని బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తున్న ఓకేషనల్ కళాశాలపై తరచుగా ఇన్స్పెక్షన్ పేరుతో దాడులు చేయడం దారుణమని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇన్స్పెక్షన్ లు రద్దు చేసి కళాశాలల ఉనికిని కాపాడాలని కోరారు. అదేవిధంగా కళాశాలలకు బోధనా రుసుమును పాతవిధానం లోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొంతు బాలరాజు, కార్యదర్శిఅయితా బత్తుల బుజ్జి దొర,కోశాధికారి నక్కా నాగేంద్ర ప్రసాద్, డాక్టర్ రామకృష్ణ, శ్రీనివాసరావు, లింకన్, దేవదానం, మోజెస్, జె వి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జీవితంలో ఉన్నతస్థానాలకు చేరుకోవాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు తల్లిదండ్రులు.. గురువుల మార్గదర్శకత్వంలో మంచి విద్యావకాశాలు అందిపుచ్చుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అవనిగడ్డ ఎమ్మెల్యేసింహాద్రి రమేష్బాబు తెలిపారు. చల్లపల్లి, మోపిదేవి మండలాల్లోని జడ్పీ, రెసిడెన్షియల్, ఎయిడెడ్ పాఠశాలల్లో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన 21 మంది విద్యార్థినీ, విద్యార్థులకు చల్లపల్లి ఎమ్మీవో కె.రాజ్కుమార్ ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం జరిగింది. శనివారం ఉదయం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు నూతన వస్త్రాలు అందించి జ్ఞాపికలు బహూకరించారు. ఎమ్మీవో కె.రాజ్కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, కార్పోరేషన్ డైరెక్టర్ మేరుగు జాన్సీలక్ష్మి, ఎస్ఐ సిహెచ్. చినబాబు, ఎంపీటీసీ మోపిదేవి ద్వారకానాథ్, షేక్ నసీం ఘోరీ, దేవరపల్లి సురేష్బాబు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

భవానీపురంలో భారీగా గంజాయి పట్టివేత

-20కేజీలు స్వాధీనం- అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి విజయవాడకు
- పోలీసుల అదుపులో నలుగురు యువకులు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: విజయవాడ భవానీపురం పోలీసులు భారీగా గంజాయిని పట్టుకున్నారు. సుమారు 20కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కృష్ణలంకకు చెందిన ముగ్గురు, సింగ్‌నగర్‌కు చెందిన ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్లితే భవానీపురం ఆట్కిన్‌సన్ స్కూల్ రోడ్డులోని నిర్మాష్య ప్రాంతంలో యువకులు ఉన్నారని సమాచారంతో సీఐ అబ్దుల్ సలాం, ఎస్సై అనూషలు యువకుల పై దాడి చేసి వారి వద్ద నుండి 20 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ యువకులకు బంధువులైన మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా నుండి ఈ గంజాయి తీసుకు వచ్చినట్లు సమాచారం. కేసు నమోదు చేసిన పోలీసులు మరో ఇద్దరి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మానవ సేవే మాధవ సేవ అని,వృద్ధాశ్రయాలను భక్తిగా ఆదరించాలని డాక్టర్ బ్రహ్మదేశం సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు దాతలకు పిలుపునిచ్చారు. సింగ్‌నగర్‌లో మాతృ దేవోభవ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు దాత యం, చెన్నారెడ్డి మనవరాలు చిబిఅనన్య పదవ తరగతి లో అత్యున్నత మార్కు సాధించిన సందర్భముగా, వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అనన్యను అభినందించి, ఆశీస్సులు అందచేశారు. ఈ కార్యక్రమం లో సొసైటీ అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మదేశం వసంత కుమార్, కార్యదర్శి కొండా య గుంట రాము,ఉపాధ్యక్షులు మండ రాము,గుర్రం ఏడు కొండలు,యం, చెన్నారెడ్డి,యల్,బాబురావు, మాతృ దేవో భవ సభ్యులు పొట్నూరి దుర్గా, జ్ఞానేంద్ర, పొట్నూరి భార్గవి పాల్గొన్నారు.

నన్నపనేని పుట్టినరోజు

విశాలాంధ్ర-కూచిపూడి : కృష్ణాజిల్లా తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు, మొవ్వ మండల పరిషత్ మాజీఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర 46వ పుట్టినరోజు వేడుకలు మండలంలో ఆడంబరంగా నిర్వహించుకున్నారు. మండలంలోని కూచిపూడి, అయ్యంకి పెదసనగలు గౌడ పేట, అంబేద్కర్ నగర్, సీతువానిగూడెం, ముత్రాసుపాలెంలో కార్యకర్తలు పార్టీ శ్రేణులు కేకులు కట్ చేసి అన్న సంతర్పణలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పామర్రు నియోజకవర్గ కన్వీనర్ వర్ల కుమార్ రాజా, కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర,కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పెదపూడి ఆనంద్, నాయకులు తాతినేని పూర్ణచంద్రరావు, మండవబుజ్జి కోటేశ్వరరావు, చెన్నుపాటి శ్రీధర్, వెంపటి గోపాలకృష్ణ, రాయవరపు కుమార్, విరంకితులసీదాస్, అయ్యంకి జయరాజ్, బొల్లా వెంకటేశ్వరరావు, భోగాది నాగేశ్వరరావు, రాజులపాటి మస్తాన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కాలగర్భంలో కలిసి పోవడం ఖాయం

విశాలాంధ్ర-గన్నవరం : ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే చీకటి జీఓ 1 హైకోర్టు కొట్టు వేయడం ప్రజాస్వామ్యం విజయమని సీపీఐ గన్నవరం నియోజకవర్గ కార్యదర్శి పెద్ద వాసుదేవరావు అన్నారు. ప్రభుత్వానికి ఈ తీర్పు ఒక చెంప పెట్టు అన్నారు. వైకాపా ప్రభుత్వం ఇకనైనా నిరంకుశ పరిపాలన ఆపకపోతే ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం నిరంకుశ పరిపాలన కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధించటం నిదర్శనమని అన్నారు ఎవరైనా నిరంకుశ పరిపాలన పరిపాలిస్తే ప్రజలే ఇలాంటి గుణపాటాలు చెప్తారని హెచ్చరించారు.

ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడండి

విశాలాంధ్ర పెదపారుపూడి : ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పెంచి, పోషించి, పర్యావరణాన్ని పరిరక్షించాలని అంగనవాడి సూపర్వైజర్లు ఎం. శివ నాగమణి, టీ. అనిత శనివారం ఒక ప్రకటనలో అన్నారు. మండలంలోని వానపాముల, పెదపారుపూడి గ్రామాల అంగనవాడి కేంద్రాలలో మిషన్ ఎన్విరాన్మెంట్ కార్యక్రమంలో భాగంగా అన్ని అంగనవాడి కేంద్రాలలో సమావేశాలు ఏర్పాటు చేశారు. అనంతరం కిషోర బాలికలు తీసుకోవలసిన జాగ్రత్తల పై వివరించారు.

మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): స్థానిక దుర్గా పురం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రువారం మజ్జిగ పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి క్లబ్ గౌరవ అధ్యక్షురాలు కొండాయ గుంట మల్లీశ్వరి బలరామ్, ,క్లబ్ అధ్యక్షులు బొప్పన గాంధీ హాజరైయ్యారు. కార్పొరేటర్ కొండాయ గుంట మల్లీశ్వరి బలరామ్ మాట్లాడుతూ,క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని మజ్జిగ దాత న్యాయవాది ఏ వి రమణ ను అభినందించారు,ఈ కార్యక్రమం లో,క్లబ్ కార్యదర్శి పి,వంశీ,వి,మురళి,వి,వెంకటేశ్వర రావు,విజయ్,దాచేపల్లి శ్రీనివాస్,యర్రంశెట్టి శ్రీనివాస్, పురామ శ్రీధర్,డాక్టర్ బ్రహ్మ దేశం వసంత కుమార్,కొండా య గుంట రాము,యం,వి,కృష్ణా రావు తదితరులు పాల్గొన్నారు.

బీసీలపై దాడులు : సంపన

విశాలాంధ్ర-గుడివాడ : రాష్ట్ర వ్యాప్తంగా బీసీ వర్గాలపై దాడులకు తెగబడుతున్న వైసిపి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని టీడిపి రాష్ట్ర సగర సాదిక కన్వీనర్ జంపన వీరశ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక టీడిపి కార్యాలయంలో బీసీ సంఘం నాయకులు విలేకర్లుతో మాట్లాడుతూ కూర్చోవడానికి కుర్చీ కూడా లేకుండా కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన వైసీపీ ప్రభుత్వం బీసీల పట్ల వివక్షత చూపుతోందన్నారు. తనకు రాజకీయ బిక్ష పెట్టిన చంద్రబాబునాయుడు పై ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ చేస్తున్న ఆరోపణలను మానుకోవాలన్నారు. బిసిలు జగన్‌మోహనరెడ్డి ప్రభుత్వనిక బుద్ధి చేప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, జిల్లా కన్వీనర్ తాడిశెట్టి వీరస్వామి, గజ్జల గణేష్, సభ్యులు నక్క వెంకటేశ్వరరావు, నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గండికోట గోపి, శొంఠి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ ఆధ్వర్యంలో శానిటరీ సిబ్బందికి సత్కారం

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్థానిక ఏపి స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం 45వ వార్డ్ శానిటరీ సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కారుమూరి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో 45 వ వార్డు కార్పొరేటర్ శ్రీనివాసరావు, శేఖర్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి చేబ్రోలు ఆశీర్వాదం, రాఘవరావు, ఏ శంకరరావు, బి కే దుర్గారావు, ఎం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే మానవత్వం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రజాసేవే పరమావధిగా స్పందించే హృదయాలు చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తుందని ఆ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పులి శ్రీనివాస ప్రసాద్ చెప్పారు. శనివారం విజయవాడ పున్నమి హోటల్ లో జరిగిన కార్యక్రమంలో ట్రస్టు తరుపున పలు కార్యక్రమాలను నిర్వహిం చారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన వారితో జరిగిన ఈ ఆత్మీయ కలయికలో ఆనందోత్సాహాల మధ్య కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పులి శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ ఫేస్ బుక్ మిత్రుల సహకారంతో తాము దేశవ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్పందించే హృదయాలు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు దేవి సుకన్య ఆడిట్, చాంద్ బాషా, కొత్తపల్లి నాగజ్యోతి, రాహిత్య, చెన్నకేశవులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా ట్రస్ట్ బ్రోచర్ను ఆవిష్కరించారు.

దళిత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : దళిత బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి ఆమనకు అండగా నిలవాలని ఎమ్మెల్సీ డా.మొండితోక అరుణ్ కుమార్ పిలుపు నిచ్చారు.శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో మోడల్ అసోసియేషన్ అఫ్ దళిత్ ఎంప్లాయిస్ ఎ.పి మేడ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు.దీనికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్సీ మాట్లాగుతూ దళిత ఉద్యోగుల సమస్యలకై నిరంతరాయంగా పోరాడటంచేస్తున్న మేడ్ కృషి అభినందనీయమన్నారు.రాజకీయాలకు అతీతంగా ఐక్యతతో సమిష్టిగా మీ సమస్యల సాధన కొరకు కృషి చేయాలన్నారు.ఒక దళిత ఎమ్మెల్సీగా దళిత ఉద్యోగుల సంక్షేమం కోసం పనిచేయటం నా బాధ్యత అన్నారు. ప్రస్తుత్త ప్రభుత్వంలో మీకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకొనే విధంగా తన వంతు కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. అధ్యక్షత వహించిన మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ మాట్లాడుతూ మేడ్ దళిత ఉద్యోగుల హక్కుల సాధన వేదిక దళిత ఉద్యోగుల పక్షనా నినదించే సమస్యల పరిష్కారించే గొంతుక అన్నారు. దీనిలో ప్రతి దళిత ఉద్యోగి సభ్యులుగా చేరి సంఘ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మేడ్ వ్యవస్థాపకులు శృంగారపాటి శ్యామ్ సుందర్ ప్రధాన కార్యదర్శి పొన్నూరి శామ్యుల్ జోబ్, యస్ సి యస్ టి గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యం సునీల్ కుమార్,యం.ఈ.ఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆదూరి వెంకటరత్నం, మేడ్ ఉపాధ్యాక్షురాలు పి.రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాతలకు సత్కారం

అను మై బేబీలో మాతృ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సుదీర్ఘ కాలంగా సామాజిక సేవలందిస్తూ, స్ఫూర్తి ప్రదాతలుగా నిలిచిన మహిళామణులను అను మై బేబీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. మాతృ దినోత్సవ నేపథ్యంలో ఎనికేపాడులోని అను మై బేబీ హాస్పిటల్లో శనివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ సేవా సంస్థలకు సారథ్యం వహిస్తున్న మహిళలను ఈ సందర్భంగా సన్మానించారు. ఆర్థిక సమతా మండలి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జి. మారు, బీ బెస్ట్ ఎడ్యుకేషన్ అండ్ ఇమిగ్రేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కరంబీర్ కౌర్, అమృతహస్తం ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ దారా కరుణశ్రీ, ఇన్నర్ వీల్ దివాస్ ప్రెసిడెంట్ కొడాలి కవితలను సత్కరించారు. ఈ సందర్భంగా అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ జి. రమేష్ మాట్లాడుతూ, వివిధ సంస్థల ద్వారా నిరంతర సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న మహిళామణులను ఆదర్శంగా తీసుకుని, ప్రతిఒక్కరూ సేవాస్ఫూర్తిని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. మెరుగైన సమాజ నిర్మాణంలో మాతృమూర్తులదే ప్రధాన భూమిక అని అన్నారు. సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. మాతృమూర్తులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటే మొత్తం కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందని డాక్టర్ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జి.ద్రేవి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోర్ట్ నిర్మాణంతో బందరు దశ మారబోతుంది

విశాలాంధ్ర-మచిలీపట్నం : బందరు పోర్టు ద్వారా కృష్ణాజిల్లా దిశ మారనుందని దశాబ్దాల కల నెరవేరబోతుందని ఎంపీ వల్లభనేని బాలశౌరి ఆశభావం వ్యక్తం చేశారు. కృష్ణాజిల్లా మచిలీపట్నంలో శనివారం బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బందరు పోర్టు ఈనెల 22వ తేదీన జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా పనులు ప్రారంభమవుతున్నాయని స్పష్టం చేశారు. ఇప్పటికీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి 3 వేల.941 కోట్లు మంజూరు అయ్యాయి అన్నారు. పోర్టు పనుల నిమిత్తం 5 వందల కోట్లు రిలీజ్ అయినట్టు ఆయన వెల్లడించారు.ఈ పోర్టు ద్వారా రైల్వే కనెక్టివ్ టి కోసం మచిలీపట్నం రేపల్లె కొత్త రైల్వే లైను నిర్మించేందుకు ప్రభుత్వంతో చర్చలు జరిపామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా తెలియజేశామని అవసరమైతే దీని ప్రాజెక్టు చేర్చి 7 వందల కోట్లతో అమలు చేసే దివిసీమ ప్రజల కోరిక నెరవేరుతుందని ఎంపీ తెలిపారు. పోర్టుతో రైల్వే లైన్, 6 వరుసల రోడ్లు, దివిసీమతో అనుసంధానం జరుగుతుందని దీంతో కృష్ణాజిల్లా మచిలీపట్నం దశ,దిశా మారిపోతుందని బాలశౌరి పేర్కొన్నారు.

వక్ఫ్ బోర్డు ప్రత్యేక అధికారిని దూషించిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు ప్రత్యేక అధికారి షరీన్ బేగంను అసభ్యపదజాలంతో దూషించి, అభ్యంతరకర విధంగా ప్రవర్తించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఆమె పీఏ ముర్దార్ అన్సారీ శనివారం వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వైఎస్సార్ జిల్లా సిద్దవటానికి చెందిన పిర్ సయ్యద్ షా షబ్బీర్ అహ్మద్ ఆలం ఖాద్రి ఈ నెల 11వ తేదీన వక్ఫ్ బోర్డు ప్రత్యేక అధికారి షరీన్ బేగంను దూషిస్తూ అసభ్యకరంగా ప్రవర్తించాడని, ఆమె విధులకు ఆటంకం కల్పించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తక్షణమే అతనిపై చర్యలు తీసుకోవాలని కోరాడు. విజయవాడ వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు నిధులు కేటాయించాలి

విశాలాంధ్ర-తిరువూరు: భవన నిర్మాణ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డుకు నిధులు కేటాయించి, పెండింగ్ క్లైములు వెంటనే పరిష్కరించాలని ఎన్టీఆర్ జిల్లా బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి షేక్ ఉమర్ వలీ డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల చేపట్టిన జిల్లా కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ తిరువూరులో శనివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. సంఘ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఉమర్ వలీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు నిధులను ఇతర పథకాలకు మళ్ళించడం శోచనీయమన్నారు. 2006లో సంక్షేమ బోర్డు ప్రారంభించినప్పటి నుంచి 22లక్షల మంది కార్మికులు లబ్ధిపొందారన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ నాలుగేళ్లలో 32వేల క్లైములు పెండింగ్ లో ఉన్నాయని ఆరోపించారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డుకు కేటాయించిన 1600 కోట్ల నిధులు ప్రభుత్వం పవర్ కార్పొరేషన్ వాడుకోవడం వల్ల కార్మికుల కుటుంబాలు నానా అవస్తలు పడుతున్నారని ఉమర్ వలీ ఆవేదన వ్యక్తంచేశారు. ఏఐటీయుసీ నియోజకవర్గ కార్యదర్శి కొత్తపల్లి సుందరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో నూతన ఇసుక పాలసీ అమలు చేసి భవనాల నిర్మాణానికి కావలసిన ఇసుక అందుబాటులో లేకుండా చేయడం వల్ల నిర్మాణ రంగం నిలిచిపోయిందన్నారు. చేయడానికి పనులు లేక, పూట గడవక 32 మంది కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆయన విమర్శించారు. ఇసుక ధర టిప్పరు రూ.32 వేలకు చేరడంతో స్టీలు, సిమెంటు, కంకర, ఇనుము ధరలు కూడా విపరీతంగా పెరిగి భవన నిర్మాణ రంగం స్తంభించి పోయిందని, దీని ఫలితంగా కార్మికులు పస్తులు పడుకునే దుస్థితి దాపురించిందని సుందరరావు ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునః ప్రారంభం చేసి, పెండింగ్లో ఉన్న క్లైములన్ని పరిష్కరించాలని ఉమర్ వలీ, సుందరరావు డిమాండ్ చేశారు. ఈ నెల 15న విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగే మహా ధర్నాకు బిల్డింగ్ వర్కర్స్ వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ తిరువూరు మండల ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా (కార్పెంటర్), సంఘ నాయకులు షేక్ అబ్దుల్ హుస్సేన్, కొలేటి గోపాలరావు, పింగళి శ్రీనివాసరావు, షేక్ సుభానీ, కామాల రామారావు, మాదాసు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ బలోపేతానికి దోనేపూడి సరస్వతి చేయూత

సరస్వతి ద్వితీయ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు
దివ్యాంగులకు 25కేజీ బియ్యం, నిత్యావసరాలు పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ రూరల్ : నగరంలో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయటంలో తన వంత బాధ్యతగా పరోక్షంగా చేయూతనందించిన దోనేపూడి సరస్వతి వ్యక్తిగతంగా తనకు, సీపీఐకి తీరని లోటు అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనేపూడి శంకర్ అన్నారు. ఆయన సతీమణి దోనేపూడి సరస్వతి ద్వితీయ వర్ధంతి సందర్భంగా శనివారం వివిధ సేకా కార్యక్రమాలును నిర్వహించారు. పాతరాజరాజేశ్వరిపేటలోని సాయిబాబా గుడివద్ద దోనేపూడి శంకర్ దివ్యాంగులకు 25 కేజీల రైస్ప్యాకేట్లతో పాటు, నిత్యవసర వస్తువులను అందజేశారు. 60వ డివిజన్ వాంబేకాలనీలోని మాతృదేవోభవ వృద్దుల ఆశ్రమంలో అనాధలకు, వృద్దులకు అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహించి, మామిడి పండ్లను పంపిణీ చేశారు. ఈ ఈ సందర్భంగా దోనేపూడి శంకర్ మాట్లాడుతూ తన భార్య సరస్వతి ఇంటిలో గృహిణిగా తన బాధ్యతలను చక్కగా నిర్వహిస్తూ కుటుంబాభివృద్దికి కృషి చేస్తునే సీపీఐలో తాను చేసే అనేక ఉద్యమాలకు,పార్టీ కార్యక్రమాలకు వెన్నంటే ఉండి ప్రోత్సహించేవారని అన్నారు. ఆమె ప్రోద్బలంతోనే తాను పార్టీలో అనేక ఉద్యమాలను చేపట్టానని తెలిపారు. పార్టీ ఉన్నతాభివృద్దికి కృషి చేస్తునే పేదల తరపున అనేక ప్రజా ఉద్యమాలను చేపట్టి పేదల అభివృద్దికి కృషి చేసానని ఇందులో తన భార్య సరస్వతి ప్రోద్బలం మరువలేనిదని అన్నారు. డిసెంబర్ నెలలో దోనేపూడి సరస్వతి పేరు మీద ట్రస్టును ఏర్పాటు చేసి తల్లి దండ్రులు లేని పిల్లలను, అనాధలను, నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లలను చదివించడంతో పాటు, స్కాలర్షిప్లను కూడా అందజేస్తామన్నారు. నిరుపేద కుటుంబాలకు ట్రస్టు తరుపున అర్ధికంగా చేయూతనందిస్తామని తెలిపారు. సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ సరస్వతి తనకు నాలుగు దశబ్దాలుగా వ్యక్తిగతంగా కూడా పరిచయం అని, దోనేపూడి శంకర్ కుటుంబంతో తనకు మొదటి నుంచి సన్నిహిత సంబందాలు ఉన్నాయని పేర్కొన్నారు. పేదల అభివృద్ది కోసం, హక్కుల కోసం చేసే అనేక పోరాటాలకు ఆమె తన వంతు సహాయ, సహకారాలను పరోక్షంగా అందజేసేవారని గుర్తు చేశారు. రెండు సంవత్సరాల క్రితం కరోన సమయంలో చనిపోవటం దురదృష్టకరం అన్నారు. ఈ కార్యక్రమంలో దోనేపూడి శంకర్ కుమార్తె డాక్టర్ దేవరపల్లి సాయిశరణ్య, అల్లుడు డాక్టర్ దేవరపల్లి వినోద్, సీపీఐ నగరకార్యదర్శివర్గసభ్యులు కేవీ.భాస్కరరావు, సీపీఐ నగరకర్యవర్గసభ్యులు ఎల్.శివకుమార్, సీపీఐ 61వ డివిజన్ కార్యదర్శి కె.రామరాజు(రాము), సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు,ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు లంకా గోవిందరాజులు, సిటీ ఆటోవర్కర్స్ యూనియన్ కార్యదర్శి జి.జనార్ధన సహాయ కార్యదర్శి పి.సుబ్రమణ్యం అర్గన్నైజింగ్ సెక్రటరీ అంగచ్చీ, అప్పలనాయుడు, , ఆశ్రమ నిర్వాహకులు దుర్గా, జ్ఞానేంద్ర స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకులు యామర్తి చిన్నా మృతి

విశాలాంధ్ర-విజయవాడ: గత కొంత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సీపీఐ సీనియర్ నాయకులు యామర్తి చిన్నా (71) స్థానిక ఖుద్దూస్ నగర్లోని తన స్వగృహంలో మరణించారు. ఆయన మృతి చెందారన్న వార్త తెలుసుకుని సీపీఐ నాయకులు బుట్టి రాయప్ప చిన్నా భౌతిక కాయంపై సీపీఐ పతాకాన్ని కప్పి పూలమమాలలు వేసి జోహార్లు అర్పించారు. యామర్తి చిన్నా రైల్వే శాఖలో ఉద్యోగిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే స్థానిక ప్రజల సమస్యలపై స్పందిస్తూ అవిశ్రాంతంగా కృషి చేశారని కొనియాడారు. ఏడీపి పథకం నగరంలో అమలు జరిగే సందర్భంలో నైబర్హుడ్ కమిటీ చైర్మన్గా అభివృద్ధి పథకాలు సమర్ధవంతంగా అమలు చేయటానికి పాటుపడ్డారని గుర్తు చేశారు. కాకర్లపూడి సుబ్బరాజు, బుట్టి రాయప్ప, షేక్ నాసర్వలి ప్రజాప్రతినిధులుగా ఉన్న సమయంలో చేదోడు వాదోడుగా సహాయ సహకారాలు అందించేవారని తెలిపారు. చిన్నా మృతి పార్టీకి తీరని లోటని రాయప్ప అన్నారు. 34వ డివిజన్ పార్టీ కార్యదర్శి కాళ్ల చిన్నప్ప, సహాయ కార్యదర్శులు దొడ్డా కుమార్, కాళ్ల విజయ్, కాళ్ల థామస్, బుట్టి శౌరి, జే రాయుడు, చిన్నా భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

బేటీలను ఎందుకు రక్షించలేదో చెప్పండి

- మోదీ ప్రభుత్వంలో మహిళా రెజ్లర్లకు రక్షణ లేదు
- బ్రిజ్ భూషణ్ పై చర్యలు తీసుకోవాలి
- మహిళా సంఘాల డిమాండ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్): బేటీ బాచావో.. బేటీ పడావో అన్న మోదీ బెటీలను ఎందుకు రక్షించడంలేదో చెప్పాలని ఏపీ మహిళా సమాఖ్య నగర ప్రధాన కార్యదర్శి పంచాదర్ల దుర్గాంబ అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న మహిళా రెజ్లర్ల ఉద్యమానికి మద్దతుగా మహిళా సమాఖ్య, ఐద్వా, పీఓడబ్ల్యూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం విజయవాడ కాళేశ్వరరావు మార్కెట్ వస్త్రలత వద్ద సంతకల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాంబ మాట్లాడుతూ దేశానికి ఎన్నో పతకాలను సాధించి, గౌరవాన్ని పెంచిన మహిళా రెజ్లర్ల పై లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిచ్ భూషణ్ పై చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. నాలుగు నెలల నుంచి మహిళా రెజ్లర్లు లో ఢీల్లీలో శాంతియుతంగా పోరాటం సాగిస్తున్నప్పటికి కేంద్రం స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంలో బెటీలను (ఆడబిడ్డలను) చంపడం తప్ప రక్షణ లేదన్నారు. దేశానికి ఎన్నో కీర్తి ప్రతిష్టల్ని తీసుకొచ్చిన రెజ్లర్లు ఇలా రోడ్డు పైకి రావడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు పీ.రాణి, నగర కమిటీ నాయకురాలు రమణమ్మ, ఐద్వా నాయకులు శ్రీదేవి, స్వప్న, పీఓడబ్ల్యూ నాయకురాలు పద్మ, దుర్గ, సీఎంఎస్ నాయరాలు రాధ, మంజిరి, ఎఐవైఎఫ్ నాయకులు లంకా గోవిందరాజులు, లంకే సాయి, పీడీఎస్ నాయకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి మహా యజ్ఞాన్ని నిర్వహిస్తున్నాం

-దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ

విశాలాంధ్ర విజయవాడ (లబ్బీపేట) : రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి నిర్వహిస్తున్న మహా యజ్ఞాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం లో ఈ నెల 17 వరకు రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న అష్టోత్తర శత(108) కుండాత్మక చండి,రుద్ర, రాజశ్యామల, సుదర్శన సహిత శ్రీ లక్ష్మీ మహా యజ్ఞం నిర్వహణపై శనివారం డిప్యూటీ సీఎం, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ మీడియా పాయింట్ వద్ద పాత్రికేయుల సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహా యజ్ఞం రెండో రోజుకు చేరుకుందన్నారు. శాస్త్రోక్తంగా, శాస్త్రీయంగా ఇటువంటి యజ్ఞం ఎక్కడా జరగలేదని ఇది ఒక అత్యద్భుత కార్యక్రమం అని, ఎవరు ఊహించిన విధంగా పురాతన ఇతిహాసాలలో మునులతో అలనాటి మహారాజులు నిర్వహించే మహా యజ్ఞ కార్యక్రమాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్వహించడం గొప్ప విషయం అని ప్రతి భక్తుడు భక్తితో పరవశిస్తున్నారన్నారు. ఈ మహా యజ్ఞంలో దేవాదాయశాఖ అధికారులు, రెవెన్యూ, పోలీస్, నగరపాలక సంస్థ, విద్యుత్, ఫైర్ అన్ని శాఖలకు చెందిన వారు సహకారం అందిస్తున్నారని ఇది వారు తమ అదృష్టంగా భావిస్తున్నారన్నారు. మహా యజ్ఞాన్ని, ఇక్కడి పవిత్ర కృతులను చూసిన ప్రతి భక్తుడు తమ జన్మ తరించిందని ఇటువంటి మహాభాగ్యాన్ని చూసే అదృష్టాన్ని కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు. ప్రతిరోజు చతురాగమ యాగశాలల యందు, 108 కుండములలో హెూమం, అర్చనలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రధాన యాగశాలలో అగ్ని మథనం, అగ్ని ప్రతిష్ట 108 కుండములలో అగ్నిస్థాపన, హెూమాలు జరుగుతున్నాయన్నారు. తమిళనాడు నుండి వచ్చిన రుత్విక్కులతో వారి ఆచారం మేరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. 550 మందికి పైగా రుత్వికులు, వారికి సహాయంగా 300 మంది యజ్ఞ యాగ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్నారు. 32 మంది సన్నాయి, డోలు వాయిద్య కళాకారులు శాస్త్రోక్తంగా యాగశాలకు అనుసంధానం చేస్తూ వారి సహకారం అందిస్తున్నారన్నారు. యాగశాలకు భక్తులు వేలాదిగా తరలివస్తున్నారని అన్నారు. యాగశాలను సందర్శించే భక్తులకు ఎటువంటి పాసులు అవసరం లేదని, భక్తులు మహా యజ్ఞాన్ని దర్శించుకునేందుకు దేవాదాయశాఖ అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. సాయంత్రం నిర్వహించే కార్యక్రమంలో కొద్ది మార్పులు చేశామన్నారు. సాయంత్రం ఐదు గంటల నుండి 6:30 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, 6:30 నుండి 7:30 వరకు ప్రవచనాలు, 7:30 నుండి స్వామి అమ్మవార్ల కళ్యాణ మహెూత్సవం నిర్వహిస్తామన్నారు. భక్తులు యాగశాలను దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించి తరించుకోవాలని డిప్యూటీ సీఎం, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు కొట్టు సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.ఈ పాత్రికేయులు సమావేశంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆర్. సత్యనారాయణ మరియు దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్లో 296 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-మైలవరం : సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జాతీయ లోక్ అదాలత్కి అనుబంధంగా మైలవరం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జరిగిన లోక్ అదాలత్ 296 కేసులు పరిష్కారమయ్యాయి. రాజీపడటానికి అవకాశం ఉన్న సివిల్, క్రిమినల్, మనోవర్తి, బ్యాంకు, చెక్కు కేసులు మొత్తం 296 పరిష్కారమై సమయము, డబ్బు కక్షిదారుల ఆదా చేసుకున్నారని న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి ఎం శైలజ తెలిపారు. తొలుత మైలవరం జడ్జి ఎం శైలజ న్యాయవాదులతో జాతీయ అదాలత్ జయప్రదం చేయటానికి చర్చించారు. ఈ సమావేశంలో మైలవరం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బుద్ధవరపు వెంకట్రావు, న్యాయవాదులు ఏడి ప్రసాద్, ఎం రవికుమార్, ఆర్ రమేష్ బాబు, ఎం శరత్ బాబు, పి రాము, ఏపీపీ హమీద్ తదితరులు పాల్గొన్నారు, క్రిమినల్ కేసుల్లో అడ్మిషన్ మనోవర్తి కేసులో రూ.3 లక్షల చెక్కు కేసులో లక్షలు పరిష్కారమయ్యాయని తెలిపారు.

లోక్ అదాలత్ లు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-తిరువూరు: రాజీ చేసుకోదగిన కేసులను లోక్ అదాలత్ లతో పరిష్కరించుకోవాలని తిరువూరు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మోతీలాల్ సూచించారు. స్థానిక కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. చిన్న చిన్న తగాదాలకు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగి సమయం వృధా చేసుకోవద్దని, లోకదాలత్ లో కేసులు పరిష్కారం చేసుకోవాలని కక్షదారులను కోరారు. బార్ అసోసియేషన్ చైర్మన్ సంకురాత్రి జనార్ధన్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జడ్జి మోతీలాల్ 600 కేసులను పరిష్కరించారు. మండల న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు రేగుళ్ళ మోహన్ రెడ్డి, అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ అబ్రహం, న్యాయవాదులు, ఎస్ఐ సతీష్ పాల్గొన్నారు.

షూటర్లకు సత్కారం

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ది ఇండియన్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పోర్ట్స్ (రైఫిల్ షూటింగ్ అకాడమి) ఆధ్వర్యంలో ఇంటర్ డిస్ట్రిక్ట్ షూటింగ్ పోటీలలో సత్తా చాటిన షూటర్లను నగరంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర గార్డెన్స్ షూటర్లను కాలనీ యాజమాన్యం ఘనంగా సత్కరించింది. జి. భార్గవరామ్ జాతీయ షూటర్ (శస్త్రా కాలేజీ), అక్షయి దాయం (చిగురుపాటి కృష్ణవేణి) రెండు బంగారు పతకాలు, కర్రి నాగ భువన (కె.ల్.యు) రెండు బంగారు పతకాలు, షణ్ముఖ్ ఋషేస్వర (నారాయణ) బంగారు పతకం, అక్బర్ బాషా (పిన్నమనేని ఇంజనీరింగ్) రజత పతకాలు సాధించారు. ఈ కార్యర్మంలో మహేశ్వర రావు (కాలనీ అధ్యక్షులు), జె. గోపీనాథ్ (ఉపాధ్యక్షులు), సోలమాన్ (కార్యదర్శి), పి. శ్రీనివాసరావు(ఉప కార్యదర్శి), సీతా రాణి (ఆలయ అధ్యక్షులు), భారతీ ప్రసాద్ (ఆలయ కార్యదర్శి), కటికల క్రిస్టఫార్ (ఉ. చైర్మన్), కృష్ణ మోహన్ (మాజీ కార్యదర్శి), కాళేశ్వరరావు, కాలాని వాసులు పాల్గొన్నారు.

నేడే జోడుబొమ్మల పునరావిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టినగర్) : కార్మిక, కర్షక ఐక్యతను చాటే జోడు బొమ్మలను ఆదివారం సాయంత్రం 6 గంటలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ పునరావిష్కరణ చేయనున్నట్లు సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాతబస్తీలోని టైలర్పేటలో 67సంవత్సరాల క్రితం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కార్మిక - కర్షక ఐక్యతను చాటుతూ సుత్తి కొడవలి ఎత్తిపెట్టిన పోరాట చిహ్నాలైన జోడుబొమ్మలను నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు. కాలక్రమంలో ఎండకు, వానకు, కాలుష్యానికి గురై క్రమేణా పగుళ్ళు ఏర్పడి బీటులువారి బొమ్మలు చాలా భాగం పాడైపోయాయని తెలిపారు. దీంతో శ్రామిక శక్తికి చిహ్నమైన జోడుబొమ్మలను పున:నిర్మించుకునేందుకు స్థానిక కమ్యూనిస్టు అభిమానులు కమిటీగా ఏర్పడి బొమ్మల నిర్మాణానికి సహకారం అందించారని చెప్పారు. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమంలో ముందుగా కమ్యూనిస్టు పార్టీ తాకాన్ని పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, నూతనంగా నిర్మించిన జోడు బొమ్మలను పార్టీ సీనియర్ నాయకులు రాంపిళ్ల అప్పారావు ఆవిష్కరింస్తారని వివరించారు. అనంతరం జరిగే బహిరంగసభలో వామపక్షాల పార్టీల నాయకులు పాల్గొని ప్రసంగిస్తారు. కమ్యూనిస్టు అభిమానులు, సానుభూతిపరులు పాల్గొని జయప్రదం చేయవలసినదిగా జి.కోటేశ్వరరావు కోరారు.

బీఎల్ఎస్తో గుండెపోటు నివారణ

విశాలాంధ్ర-తిరువూరు: బేసిక్ లైఫ్ సపోస్టర్ ప్రక్రియతో గుండెపోటుకు గురైన వారిని ప్రాణాపాయం నుంచి రక్షించవచ్చునని క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు ధరణేంద్ర సూచించారు. స్థానిక శ్రీ వాహిని ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు బేసిక్ లైఫ్ సపోస్టర్ ప్రక్రియ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్డియాక్ అరెస్టుకు గురైన వారు ఆసుపత్రికి వచ్చేలోపు సీపీఆర్ ఇస్తే ప్రాణాపాయం నుంచి కాపాడుకో వచ్చున్నారు. పలు సేవా కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

సేవాభావంతో ఉన్నతస్థానం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: ఊరు కాని ఊరికి ఉపాధి నిమిత్తం చేరుకున్న ఆయన సొంత లాభాన్ని మించి, సేవాభావాన్నే నమ్ముకోవటంతో ఉన్నతస్థానానికి ఎదిగారు. జగ్గవరపు రంగారెడ్డి నాటి పశ్చిమ గోదావరి నేటి ఏలూరు జిల్లా ప్రగడవరం గ్రామానికి చెందిన వ్యక్తి. విద్యావంతుడైన ఆయన ఉపాధి అవకాశాన్ని వెదకుతూ విస్సన్నపేట చేరుకున్నారు. ఇక్కడ ఎల్ఐసి ఏజంటుగా ప్రస్తానం ప్రారంభించారు. తాను సంపాదించే సొమ్ములో కుటుంబ అవసరాలతోపాటు, పది మందికీ మంచి చేయాలనే లక్ష్యంతో నాటి నుంచి సేవారంగంలో కొనసాగుతున్నారు. విస్సన్నపేట ప్రాంతంలో వేలాది మందికి ఉచితంగా నేత్ర చికిత్సలు చేయించారు. విస్సన్నపేట, నరసాపురం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఆర్థిక తోడ్పాడు, స్థల, భవనాల సమీకరణ చేశారు. పర్యావరణ గొప్పదనాన్ని పదిమందికీ వివరిస్తూ తాను ఉంటున్న వీధితోపాటు పలు ప్రాంతాల్లో వేలాదిగా మొక్కలు నాటి, ప్రత్యేక శ్రద్ధతో పెంచటంతో నేడవి వనాలను తలపిస్తున్నాయి. మరోవైపు పేద కుటుంబాలకు చెందిన వ్యక్తుల అంత్యక్రియలకు అవసరమైన వాహనాన్ని ఉచితంగా సమకూర్చారు. ఊరికి గుడి ఎంత ముఖ్యమో గుడి లాంటి స్మశానం కూడా అంతే అవసరమని భావించి రుద్రభూమి పేరుతో సొంత నగదుతో స్మశానాభివృద్ధి పనులు చేపట్టారు. తాను ఇన్ని సేవలు చేసేందుకు ఆర్థిక సహకారం తన వృత్తిలో తనకు సహకరించిన వినియోగదారులే అని ఆయన పేర్కొనటంతోపాటు, తనను ఆదరించిన ఎల్ఐసి వినియోగదారులందరికీ ఆదివారం స్థానిక కాకతీయ కమ్మ కల్యాణమండపంలో భారీఎత్తున సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

విద్యార్థులలో సృజనాత్మకత వెలికితీయాలి

విశాలాంధ్ర-తిరువూరు: విద్యార్థుల్లో నెలకొన్న సృజనాత్మకత ఆలోచనలను వెలికితీసే విధంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తిరువూరు బార్ అసోసియేషన్ చైర్మన్ సంకురాత్రి జనార్ధన్ రావు అన్నారు. స్థానిక ఐడియా సేవా సంస్థలో 10 రోజులుగా నిర్వహించిన వేసవి శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల అభిరుచులను గుర్తించి తగిన శిక్షణ ఇప్పించాలన్నారు. చిన్నతనంలో వారికి ఇచ్చే శిక్షణ భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని సూచించారు. ఐడియాస్ డైరెక్టర్ అప్పారి శౌరి, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన తరగతులు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ తిరతీయ శ్రేణి శాఖ గ్రంధాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో శనివారం శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ తెలుగు ఉపాధ్యాయులు సిహెచ్ వి పార్థసారథి పాల్గొనిపలుపద్యాలుతో పాటువాటి తాత్పర్యాలు బోధించారు. వాటిని కంఠస్థం చేయించి తిరిగి వారితోనే చెప్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ వేసవి శిక్షణ తరగతులు పిల్లల తెలివితేటలు వెలికితీయటానికి ఉపయోగపడతాయని, పేర్కొన్నారు. వీటిని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకొని పాఠశాలల పునః ప్రారంభం నాటికి జనరల్ నాలెడ్జితో విరాజిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు లైబ్రరీలో నిర్వహించిన చెస్, క్యారమ్స్, కుర్చీలాట తదితర క్రీడాఅంశాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

చల్లపల్లిలో కాంగ్రెస్ నేతల సంబరాలు

విశాలాంధ్ర-చల్లపల్లి: కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించటంతో చల్లపల్లిలో చల్లపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మీర్ రిజ్వాన్ ఆధ్వర్యంలో సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా రిజ్వాన్ కేక్ కట్చేసి, బాణాసంచా పేల్చి సందడి చేశారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలోనూ కాంగ్రెస్ ఘనవిజయం సాధించి అధికారంలోకి వస్తుందనీ, మతతత్వ బీజేపీకి ప్రజల తిరుగుబాటు తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీనేతలు యన్నం గంగాధరరావు, కొండేటి భాస్కరరావు, కొండపల్లి కృష్ణమూర్తి, జగ్గవరపు బాబూరావు, మాతంగి నరసింహారావు, షేక్ మహబూబ్ సుభానీ, ఎండి. అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

మొవ్వ న్యాయస్థానంలో పరిష్కారమైన కేసులు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ జూనియర్ సివిల్ జడ్జిస్ కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలతో పలు కేసులను పరిష్కారం చేశారు. ఆ కోర్టు న్యాయమూర్తి పి. రాజన్ ఉదయ్ ప్రకాష్ పర్యవేక్షణలో కూచిపూడి, ఘంటసాల, చల్లపల్లి, మోపిదేవి పోలీస్ స్టేషన్లో పరిధిలో గల పలుపెట్టి కేసులు, చీటింగ్ సివిల్ క్రిమినల్ కేసులు సాయంత్రం 6 గంటలకు 535 కేసులుకుపరిష్కారం లభించింది. ఈ కార్యక్రమంలో న్యాయస్థానం సూపరింటెండెంట్ సావిత్రి, లోకదాలతో సభ్యులు బారసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

పారదర్శక పాలన కోసమే సచివాలయాలు

విశాలాంధ్ర-తాడికొండ : ప్రజలకు పార దర్శక పాలన అందించేందుకు సచివా లయ వ్యవస్థను తీసుకురావడం జరిగిం దని వైసీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. నిడుముక్కల గ్రామంలో నూత నంగా నిర్మించిన సచివాలయాన్ని శనివారం ప్రారంభించారు. అనంతరం సురేష్ కుమార్ మాట్లాడారు. కులమత పార్టీలకతీతంగా పారదర్శక పాలన అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గతంలో ఏ పని కావాలన్నా ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేదన్నారు. నేడు ఆ దుస్థితి లేకుండా పోయిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయంలో ఏ పని అయినా సక్రమంగా జరిగిందా అని నిలదీశారు. పారదర్శక పాలన అందిస్తుంటే టీడీపీ నాయకులు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో సర్పంచి మాదాసు రత్న కుమారి, యేసురత్నం, వైసీపీ నాయకులు బండ్ల పున్నారావు, ఎంపీటీసీ బోడపాటి సుశీల, తాళ్ల శివ నాగరాజు, గ్రామ కార్యదర్శి అలా సత్యనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.